క్లుప్తంగా

జాన్‌బెన్నీకి కొడాలి అభినందనలు



గుడ్లవల్లేరు: వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం జాన్‌బెన్నీని సోమవారం గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అభినందించారు. పార్టీ అధిష్ఠానం నుంచి తనకు పదవిని ఇప్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యేను గజమాలతో జాన్‌బెన్నీ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కొడాలి నానికి ఖ్యాతి తెచ్చేవిధంగా తాను పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జాన్‌బెన్నీ పేర్కొన్నారు. బెన్నీకి స్వీట్ తినిపించి కొడాలి నాని అభినందించారు.

వైఎస్ జగన్‌కు మరోసారి మద్దతు



గుడివాడరూరల్: సంక్షేమ పాలన అందించి, పేదల కోసం నిరంతరం పని చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలందరూ మరోసారి మద్దతుగా నిలవడంతోపాటు గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని గెలిపించాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ కోరారు. మండలంలోని వేల్పూరు, సిద్ధాంతం, శేరీదింటకుర్రు గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నానికి మద్దతుగా వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఫ్యాన్ గుర్తుపై తమ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, సర్పంచ్‌లు మేడేపల్లి ప్రభాకర రావు, విస్సా కృష్ణమూర్తి, మేడేపల్లి అదృష్టకుమారి, వైఎస్సార్ సీపీ నాయకులు చిన్ని సత్యదుర్గాప్రసాద్, ఏలేటి ఆంజనేయులు(ఆగస్టిన్), రమేష్, మోహన రావు, పల్లెయ్య, సతీష్, ఎంపీటీసీ సభ్యురాలు ఝాన్సీరాణి పాల్గొన్నారు.

సీఎం జగన్ వెంటే ప్రజలు



పమిడిముక్కల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ప్రజలు ఉన్నారని, కూటమికి ఓటమి తప్పదని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ సోదరి అనిత అన్నారు. ఎస్టీఆర్ కాలనీ, తలశిలవారిపాలెం, పైడికొండల పాలెంలో సోమవారం పార్టీ నాయకులతో కలిసి అనిత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి, ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, వైస్ ఎంపీపీలు సీతారామయ్య, మహేష్, నాయకులు తిరుమలరావు, సోమేశ్వరరావు, చంద్రపాల్, రాంబాబు, కిషోర్, వెంకటేశ్వరరావు, సతీష్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

సంక్షేమానికే మళ్లీ పట్టం



జువ్వనపూడి(పెదపారుపూడి): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి ఆయన్ను గెలిపిస్తాయని వైఎస్సార్ సీపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. మండలంలోని జువ్వనపూడిలో సోమవారం ఆమె వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు వివరించారు. మేలు పొందిన వివిధ వర్గాల వారంతా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు ఓటు గెలిపించాలన్నారు. ఎంపీపీ గోగం సురేష్, సర్పంచ్ నీలపాల పేరేసు పాల్గొన్నారు.

స్థానికులకే పట్టం కట్టాలి

ముదినేపల్లి రూరల్: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక నాయకులకే రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కోడలు దూలం స్వాతి, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ అన్నారు. మండలంలోని గురజలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ సీపీ తరఫున ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధ, సర్పంచ్ మంచాల సరస్వతీ, నాయకులు మోట్రు ఏసుబాబు, పేర్ని వృథ్వీ పాల్గొన్నారు.

వలంటీర్లపై చంద్రబాబు విమర్శలు సరికాదు

గుడివాడరూరల్: పేదలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న వలంటీర్లపై చంద్రబాబునాయుడు, నారా లోకేష్ విమర్శలు చేయడం సరికాదని బిళ్లపాడు గ్రామానికి చెందిన పలువురు వలంటీర్లు విమర్శించారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దీనికి నిరసనగా గ్రామానికి చెందిన ఏడుగురు వలంటీర్లు తమ ఉద్యోగాలకు సోమవారం రాజీనామా చేసి స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ కె.జ్యోతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీపై కోర్టులో స్టే వేసిన చంద్రబాబు అండ్ టీంకు రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాజీనామా చేసిన వారిలో చుక్క రవికుమార్, బొంతలకోటి రవికిరణ్, కాగిత భవానీచంద్రశేఖర్, జన్ను రాజగోపాల్, అవ్వారు అనూష, గోవాడ శ్రావణి, మరీదు నాగరాజు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

> పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించారు. సత్తా చాటిన విద్యార్థులను ఆయా ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, వారి తల్లిదండ్రులు అభినందించారు.

తోట్లవల్లూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన మత్తే వెంకటకిరణ్‌కుమార్ 578 మార్కులు సాధించాడు. ఇదే పాఠశాలకు చెందిన ఇంటూరి లీలా తన్మయ్ 574, షేక్ అఫ్రీన్ జహా 562 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, పెనమకూరు, దేవరపల్లి జెడ్పీ పాఠశాలలకు సంబంధించి మొత్తం 237 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు, వీరిలో 206 మంది ఉత్తీర్ణులై 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు.

84 శాతం ఉత్తీర్ణత

మొవ్వ: 2023–24 విద్యాసంవత్సరానికి గాను పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొవ్వ మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి 84శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు ఎస్.శివశంకర రావు, కే శ్రీలక్ష్మి సోమవారం తెలిపారు. మొవ్వలోని శ్రీ మండవ కనకయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బండారు నిఖిత 580 మార్కులు సాధించింది. కూచిపూడి, నిడుమోలు జెడ్పీ హైస్కూల్ 100 శాతం, భట్లపెనుమర్రు 57శాతం, పెడసనగల్లు 42 శాతం, చినముత్తేవి 79 శాతం, మొవ్వ 81 శాతం, కోసూరు 96 శాతం, కాజ 82 శాతం, పెదముత్తేవి 96 శాతం ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.

పామర్రులో 85 శాతం

పామర్రు: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ-2 పద్మవాణి పేర్కొన్నారు. నిమ్మకూరులోని గురుకుల పాఠశాలకు చెందిన కె.శశివాణి 572 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఉరుటూరులోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన ఏ మణికంఠ 571 మార్కులు సాధించారన్నారు. కొత్త నిమ్మకూరులోని జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఎం విజయమౌనిక 555 మార్కులు సాధించినట్లు తెలిపారు. మండలంలో 444 మంది పది పరీక్షలకు హాజరు కాగా 376 మంది విజయం సాధించి 85 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. పామర్రులోని జెడ్పీ హైస్కూల్లో ఇంగ్లిష్ మీడియంలో పెనుమూరి స్నేహిత 537, కేవీఎస్ అంజలి 533, ఆర్ హేమశ్రీ 531 మార్కులు సాధించారని తెలిపారు. తెలుగు మీడియంలో సుజి 506 మార్కులు సాధించిందన్నారు. జమీదగ్గుమిల్లి జెడ్పీ హైస్కూల్లో 85 శాతం ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం హనుమ తెలిపారు. మేరుగు వనజ 514 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.

ఏఎస్‌ఎంలో..

ఏఎస్‌ఎం ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో 98 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి తెలిపారు. బి.లోకేశ్వరి 580, ఎండీ రుమానా ఖానమ్ 579, కె. నాగ హిమజ 567 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 20 మందికి పైగా విద్యార్థులు 500 మార్కులపైబడి సాధించారని తెలిపారు. ఆసీస్సీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో 29 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి ఉత్తీర్ణత సాధించారని కరెస్పాండెంట్ మేరీ జోషఫ్, హెడ్‌మాస్టర్ రెవ.వలస సబస్టైన్ పేర్కొన్నారు. జురువరం ఉషోదయ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎండీ రఫీ పేర్కొన్నారు. పీ గౌస్య 569, అజీమున్నీసా 562, ఎం.జగన్‌బాబు 562 మార్కులు సాధించారని తెలిపారు. గౌస్యకు ప్రిన్సిపాల్ రూ.25 వేల నగదు పురస్కారం అందజేసినట్లు పేర్కొన్నారు.

పెదపారుపూడిలో 90 శాతం..

పెదపారుపూడి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బి. శ్రీనివాస్ సోమవారం తెలిపారు. మండలంలో 207 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 186 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. మండలంలోని వెంట్రప్రగడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని బిందు అమూల్య 576, యలమర్రు హైస్కూల్ విద్యార్థిని టి. యశస్విని 560 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు.



మొవ్వలో 580 మార్కులు సాధించిన విద్యార్థిని నిఖితను అభినందిస్తున్న హెచ్‌ఎం



పీ వీక్షిత (583)



బోడ సుష్మ (582)



ఆర్.లలిత(580)



కె.నవ్యశ్రీవాణి (578)



ఎస్‌కే నగీనా (527)



మత్తే వెంకటకిరణ్ కుమార్ (578)



లీలా తన్మయ్ (574)



అఫ్రీన్ జహా (562)



పామర్రులో శశివాణి (572)



మణికంఠ (571)



విజయ మౌనిక (555)



బింధు అమూల్య (576)



సాయిశ్రీ (578)



హేమకృష్ణ (570)



పరసా రాజశ్రీ (569)

మండవల్లిలో..

మండవల్లి: పదో తరగతి పరీక్షల్లో మండవల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం.సాయిశ్రీ 578 మార్కులు సాధించినట్లు ఎంఈఓలు డి.రామారావు, ఎస్.రత్నసునాదం సోమవారం తెలిపారు. కానుకొల్లు హైస్కూల్ విద్యార్థిని జి.హేమశ్రీ 575 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. మండలంలోని పాఠశాలల్లో 62 ఉత్తీర్ణత శాతం ఉత్తీర్ణత శాతం నమోదైందని తెలిపారు.

పమిడిముక్కలలో 93 శాతం

పమిడిముక్కల: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 398 మంది విద్యార్థులకు గాను 371 మంది ఉత్తీర్ణులయ్యారు. కపిలేశ్వరపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కొడాలి హేమకృష్ణ 570, చోరగుడి హైస్కూల్‌కు చెందిన పరసా రాజశ్రీ 569, కపిలేశ్వరపురం హైస్కూల్‌కు చెందిన మిడిదొడ్ల ఉజ్వల 568 మార్కులు సాధించారు. తాడంకి హైస్కూల్ విద్యార్థి ఎం.ప్రేమకుమార్ 558 మార్కులు, వీరంకిలాకు జీసస్ ఉన్నత పాఠశాలకు చెందిన వీఏ సత్యనారాయణ 558 మార్కులు సాధించారు. అగినపర్రు, ఐనపూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాయి. పమిడిముక్కల హైస్కూల్ 96 శాతం, హనుమంతపురం 92 శాతం, మేడూరు 95 శాతం, తాడంకి 92 శాతం, జీసస్ ఉన్నత పాఠశాల 97 శాతం, కపిలేశ్వరపురం 83 శాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ-2 శ్రీనివాస్ తెలిపారు. తాడంకి హైస్కూల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు 558 సాధించిన విద్యార్థి ప్రేమ్‌కుమార్‌ను హెచ్‌ఎం ప్రసాద్ అభినందించారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండలంలోని జెడ్పీ హైస్కూల్ 67 శాతం ఉత్తీర్ణత సాధించింది. అల్లూరు జెడ్పీహైస్కూల్ 74 శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలవగా 56 శాతం ఉత్తీర్ణతతో చిగురుకోట హైస్కూల్ చివరిస్థానంలో నిలిచింది. వడాలి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.వీక్షిత 583, బోడ సుష్మ 582 మార్కులు సాధించారు. ముదినేపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన పి.హేమరేవంత్ 578 మార్కులు సాధించాడు.

కలిదిండిలో బాలికలదే పై చేయి

కలిదిండి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు 65 శాతం ఉత్తీర్ణత సాధించాయి. బాలుర కంటే బాలికలు ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ పి. ప్రభాకర్‌రావు సోమవారం తెలిపారు. బాలికలు 80 శాతం బాలురు 68 శాతం ఉత్తీర్ణత పొందినట్లు పేర్కొన్నారు. ఐదు ప్రైవేటు పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 110 హాజరవగా 106 మంది ఉత్తీర్ణులై 97శాతం ఫలితాలు సాధించారని ఎంఈఓ తెలిపారు. కొండపల్లి ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఆస్మా బేగం 570, పవన్ శ్రీధర్ 561 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కలిదిండి హైస్కూల్ విద్యార్థి ఏడీవీఎల్ నరసింహ 554 మార్కులు, భాస్కరావుపేట హైస్కూల్ విద్యార్థి ఎం.బాలాజీ 549 మార్కులు సాధించారని తెలిపారు.



తాడంకిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రేమ్‌కుమార్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం ప్రసాద్

కైకలూరులో..

కైకలూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. కైకలూరు మండలంలో ఎనిమిది పరీక్ష కేంద్రాల్లో 468 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 204 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 124 మంది బాలికలు, 80 మంది బాలురు ఉన్నారు.

ఆటపాకనకు చెందిన ఎస్ఎస్ఎస్ గవర్నమెంటు హైస్కూల్‌కు చెందిన ఆర్.లలిత (580), భుజబలపట్నం హైస్కూల్‌కు చెందిన కుకునూరి నవ్యశ్రీవాణి (578), జాన్‌పేట జెడ్పీహెచ్ఎస్ బాలికల హైస్కూల్‌కు చెందిన ఎస్‌కే.నగీనా (527) మార్కులు సాధించారు. ప్రైవేటు స్కూల్‌కు సంబంధించి మొత్తం 407 మంది పరీక్షలు రాయగా 400 మంది ఉత్తీర్ణత సాధించారు. బుర్ల మోహన ప్రణతి (శ్రీచైతన్య 594), నందిపోగు కరుణస్వామి (టీవీఎస్ఆర్ నేషనల్ స్కూల్, 593), పి.దివ్యనాగశ్రీ (భాష్యం హైస్కూల్, 586)తో తమ సత్తా చాటారు.

విశ్వభారతి సత్తా

గుడివాడ టౌన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విశ్వభారతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన కె. రాహుల్ 595/600, టి. బాలహాసిని 592/600, జి. సాయి సత్య రామ్‌చరణ్ 590/600 మార్కులతో ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు విజయబావుట ఎగురవేసినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సత్యారామ్ సోమవారం తెలిపారు. తమ విద్యార్థులు పి. ప్రభాకర్ 596, పి. జోషికాప్రియ, కె. గీతికశ్రీ, పిజి. సృజన సాయితేజ 595మార్కులతో విజయం సాధించారని పేర్కొన్నారు. తమ సంస్థకు చెందిన పరీక్షకు హాజరైన వారిలో 590 మార్కులకు పైబడి 25 మంది, 580 మార్కులకు పైబడి 182 మంది, 500 మార్కులకు పైబడి 1,427 మంది సాధించడం విశేషమని తెలిపారు.

నూరు శాతం ఫలితాలు

గుడివాడ టౌన్: పదో తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించినట్లు విద్యాలయ డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ తెలిపారు. 95 మంది పరీక్షకు హాజరుకాగా 28 మంది 500 పైబడి, 83 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.



కె. రాహుల్ (595)



టి. బాల హాసిని (592)



జి. సత్య రామ్‌చరణ్ (590)

- త్రివేణి పబ్లిక్ స్కూల్ 76 మంది విద్యార్థులకు గాను 68 మంది ప్రథమ శ్రేణి, ఎనిమిది మంది ద్వితీయ శ్రేణితో నూరుశాతం ఫలితాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ ఎస్. శివశంకర్ తెలిపారు. అబ్దుల్ ఫుమైజ్‌కు 586/600, జి. వెంకట అజయ్ 582/600, లిఖిత 581/600 మార్కులు సాధించినట్లు తెలిపారు.
- విద్యావికాస్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు డైరెక్టర్లు ముప్పాళ్ల సుబ్బారావు, సాంబశివరావు తెలిపారు. మహ్మద్ హుస్సేన్ 574, చెన్ను వైష్ణవి 572, పెద్దిబోయిన గీతిక 571 మార్కులు సాధించినట్లు తెలిపారు.
- స్థానిక రవీంద్రభారతి హైస్కూల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రియాంక పేర్కొన్నారు.

● బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడి తొలగింపు

గుడివాడ టౌన్: ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం గుడివాడ నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావును సంఘం అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రావులకొల్లు మల్లేశ్వరరావు సోమవారంతెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ ఫిరాయించిన నరసింహారావు నాయకత్వంలో బీసీ సంఘం కొనసాగడం ఇష్టంలేక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి, అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ తీర్మానం చేశామని పేర్కొన్నారు.

● వైఎస్సార్ సీపీ నాయకుడి మృతి తీరని లోటు

కైకలూరు: వైఎస్సార్ సీపీ నాయకుడు ఆలపాడు శివారు సోమేశ్వరం కాలనీకి చెందిన పెనుమాల అంబేడ్కర్(55) సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దూలం వినయ్ కుమార్ తనయుడు ఆది వినయ్‌కుమార్, ఎంపీపీ అడవి కృష్ణ తదితరులు అంబేడ్కర్ కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. అంబేడ్కర్ మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

భగవంతుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు జగన్‌కే



భారీ ర్యాలీలో అభిమానులతో వెళుతూ అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



ఎమ్మెల్యే కొడాలి నానికి గజమాల వేసి ఆహ్వానిస్తున్న అభిమానులు

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు భగవంతుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే ఉన్నాయని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆయన దోకిపర్రులో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంపై అవగాహన లేని వ్యక్తులు తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల కళ్లకు ఇక్కడ జరిగిన అభివృద్ధి కనిపించటం లేదా అని ప్రశ్నించారు. ఎక్కడకు వెళ్లినా బూటకపు హామీలతో చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ, ఇతర హామీలను ఎందుకు బాబు అమలు పరచలేదని ప్రశ్నించారు. నిన్నటి వరకు జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని విమర్శించిన చంద్రబాబు ఇపుడు అవే హామీలకు రెట్టింపు ఎన్నికల తాయిలాలు ప్రకటించటం లేదా అని ప్రశ్నించారు. మరి ఆ హామీలను బాబు అమలు చేస్తే రాష్ట్రం సింగపూర్ అవుతుందా అన్నారు. ఐదేళ్లలో జరిగిన మంచికి ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యానుకు వేసి భారీ మెజార్టీని ఇవ్వాలని కోరారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, పార్టీ యువజనాధ్యక్షుడు గుడే రవి, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీపీ కొడాలి సురేష్, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు అల్లూరి లక్ష్మణరావు, మండల బూత్ కన్వీనర్ కోటప్రోలు నాగు, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు నాగేంద్రరావు, నాయకులు బాజీ, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి

తోట్లవల్లూరు: ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆశీర్వదించాలని కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి కోరారు. మండలంలోని రొయ్యూరు, బొడ్డపాడు, చినపులిపాక, వల్లూరుపాలెం గ్రామాల్లో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రొయ్యూరులో ఎమ్మెల్యే కైలేకు మద్దతుగా పద్మావతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సంక్షేమరాజ్యాన్ని తెచ్చుకోవాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేయాలని పద్మావతి విజ్ఞప్తి చేశారు. సంక్షేమ, అభివృద్ధి పాలన కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోకసారి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పట్టని టీడీపీని ఎట్టి పరిస్థితులలో నమ్మొద్దన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న తనకు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాను గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, ఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ మర్రెడ్డి శిల్పారెడ్డి, పంచాయతీరాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, సచివాలయ కన్వీనర్ రాజేంద్ర, సర్పంచ్‌లు ప్రభుదాస్, శివరామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు రోజారాణి, అనురాధ, నాయకులు పూర్ణప్రసాద్, బాబి, గవాస్కర్‌రాజు, రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రొయ్యూరులో ప్రచారం చేస్తున్న తాతినేని పద్మావతి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్

గుడివాడలో ఆరు నామినేషన్ల దాఖలు



పామర్రులో నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి



పామర్రులో ఆర్వోకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న కైలే జ్ఞానమణి

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ తరఫున సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.పద్మావతికి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బూసి ప్రకాష్, నాయకులు పాలేటి శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు(చంటి)తో కలసి నామినేషన్ దాఖలు చేశారు.

గుడివాడ అసెంబ్లీ స్థానానికి

గుడివాడ అసెంబ్లీ స్థానానికి సంబంధించి సోమవారం ఆరు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి పి.పద్మావతి తెలిపారు. కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) వైఎస్సార్ సీపీ, కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) వైఎస్సార్ సీపీ, నల్లగంచు వెంకట రాంబాబు జాతీయ జనసేన పార్టీ, రేమల్లి నీలాకాంత్ ఇండిపెండెంట్‌గా, రాము వెనిగండ్ల టీడీపీ, హేమంత్ కుమార్ అల్లూరి జై భారత్ నేషనల్ పార్టీ తరఫున నామినేషన్లు దాఖలైనట్లు ఆమె పేర్కొన్నారు.

పామర్రులో మూడు నామినేషన్లు

పామర్రు: నియోజకవర్గంలో సోమవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శ్రీదేవి తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్ కుమార్‌ను ఆ పార్టీ నాయకుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి ప్రపోజ్ చేసి నామినేషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. ఆరేపల్లి శ్రీనివాసరావు, రాజులపాటి రాఘవరావు పాల్గొన్నారు. మరో నామినేషన్‌ను వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణిని కాకర్ల వెంకటేశ్వరరావు ప్రపోజ్ చేసి నామినేషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఆరుమళ్ల రమాదేవి, బొమ్మారెడ్డి అప్పిరెడ్డి, ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, నవుడు శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బహుజన సమాజ్ పార్టీకి చెందిన రాయవరపు బాబూ రాజేంద్రప్రసాద్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్వో తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థి డీఎన్నార్ నామినేషన్

వేలాదిగా తరలివచ్చిన పార్టీశ్రేణులు

కైకలూరు: వైఎస్సార్ సీపీ కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ శ్రేణుల ఉరకలెత్తే ఉత్సాహంతో పండగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే అభ్యర్థి దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కిలోమీటరు మేర నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి వచ్చిన అభిమానులతో రోడ్డు కిక్కిరిసింది. ఎమ్మెల్యే డీఎన్నార్ కుమారులు వినయ్, శ్యామ్ వేసవి దృష్ట్యా అందరికీ మజ్జిగ, నీటి ప్యాకెట్లను పంపిణీ చేయించారు. ప్రధాన సెంటర్లో ప్లెక్సీతో భారీ గజమాలను నాయకులు డీఎన్నార్‌కు వేశారు. ఎండ వేడిమిని లెక్క చేయకుండా వైఎస్సార్ సీపీ అభిమానులు బైక్ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే డీఎన్నార్ రెండు సెట్లు, ఆయన సతీమణి వీరాకుమారి రెండు సెట్లు నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.భాస్కర్‌కు అందజేశారు. శిక్షణ కలెక్టర్ శ్రీపూజిత పర్యవేక్షించారు. ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీరరాజు, నాయకులు బీవీ రావు, గౌడ సంఘ ఉపాధ్యక్షుడు పోసిన చెంచురామారావు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, ముదినేపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

జనాలను ఉత్సాహపర్చిన ఎమ్మెల్సీ జయమంగళ

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ వైఎస్సార్ సీపీ పాటలకు ఉత్సాహంగా అందరితో కలిసి నృత్యం చేసి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచ్చారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రజల ఓటు

మీడియా పాయింట్‌లో ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రత్యర్థి పార్టీ నాయకుడి వద్ద ఓట్లు లేవు కానీ రూ.కోట్లు ఉన్నాయన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులను ప్రలోభపెట్టి కొందరిని పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. కామినేని రెడ్‌బుక్ అని చూపిస్తూ బెదిరిస్తున్నారన్నారు. ఓటర్లు డబ్బు సంచులను లెక్కచేయకుండా అభివృద్ధి, సంక్షేమానికి ఓటు వేస్తారన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎన్నార్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. బీజేపీ అభ్యర్థి కామినేని గెలిస్తే అమెరికాలో ఉంటారు తప్ప నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండబోరన్నారు. అందరికీ అందుబాటులో ఉండే డీఎన్నార్‌కు విజయం అందించాలని కోరారు. ఎంపీపీలు అడవి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీరాముడు ర్గాప్రసాద్, చందన ఉమామహేశ్వరరావు, రామిసెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహారావు, కలిదిండి ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.



ఆర్వోకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డీఎన్నార్

అంకిత భావంతో పనిచేస్తే గౌరవం

మండవల్లి: విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసే ఉద్యోగులకు అన్ని చోట్లా గౌరవం లభిస్తుందని మండల విద్యాశాఖాధికారి-2 డి.రామారావు పేర్కొన్నారు. పెనుమాకలంక ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు భలే శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా సోమవారం పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ కవి చింతపల్లి వెంకటనారాయణ, విశ్రాంత జిల్లా పంచాయతీ అధికారి భలే బాబూరావు తదితరులు పాల్గొన్నారు.